RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 435 బుధవారం 14 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

# వీర సైనికులకు సెల్యూట్



మన డ్రోన్లు, మిస్సైళ్లు చేసిన ఆపరేషన్‌ను చూసి.. పాకిస్థాన్‌కు చాలా కాలం నిద్ర పట్టదన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో మనం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నామన్నారు. ప్రజల్లో ఐకమత్యం పెరిగిందన్నారు. పాకిస్థాన్ లోపల ఉన్న ఉగ్రవాద కేంద్రాలను ఐఏఎఫ్ టార్గెట్ చేసిందని, చాలా వేగంగా, కచ్చితత్వంతో ఆ దాడి జరిగిందని, శత్రు దేశం ఆ దాడితో స్టన్ అయ్యిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. మనం ప్రదర్శించిన సాహసం వల్లే.. ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వినిపించిందన్నారు. అదంపూర్ ఎయిర్‌బేస్‌లో ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగించారు.

- పాక్ నట్టింట్లోకెళ్లి ఉగ్రస్థావరాలు నాశం చేశాం
- శత్రువుకు ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేదు
- మన దళాల పరాక్రమం...భారత్ సామర్థ్యానికి ప్రతీక
- ఆపరేషన్ సిందూర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుంది
- ప్రధాని నరేంద్ర మోదీ

పంజాబ్, మే 13: వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన ప్రధాని మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన స్వయంగా మాట్లాడారు. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి.. చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని

మిగతా 2లో

## అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- వన్యప్రాణులకు ఆహారం, తాగునీరు అందించడంలో అశ్రద్ధ వద్దు
- నెహ్రూ, వరంగల్ పార్కులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మంత్రి కొండా సురేఖ

2



## ఆసుపత్రుల నిర్మాణాల్లో ఆలస్యం ఎందుకు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఐదు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా సమాచారం. ఆసుపత్రుల నిర్మాణాలపై సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.



2

## నేను ఏ అధికారిక పదవి చేపట్టను..

ఆఖరి పనిదినం ముగిసిన తర్వాతసీజేఐ వ్యాఖ్య

సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం

2

పదవీ విరమణ తర్వాత తాను ఎలాంటి అధికారిక పదవులు చేపట్టబోనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. తాను న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలని అనుకుంటున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. దాంతో తన ఆఖరి రోజు కోర్టులో బెంచ్ కార్యలాపాలు ముగియగానే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది.



## హరీష్‌రావు అబద్దాలు మానుకో

- ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డ్
- అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



## ఇదెక్కడి అన్యాయం

- తెలంగాణలో సైనిక్ స్కూల్స్ కేటాయించరు
- ఏపీలో స్థానికత కల్పించరు
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

2




## చెంచులకు 10 వేల ఇందిరమ్మ ఇళ్లు

- ఎస్టీ నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లు
- గవర్నర్, సిఎం ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మంగళవారం సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించా లని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో సూచించారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే వారిద్దరి సూచనల మేరకు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.

2

## చిల్లర ప్రచారాలు బంద్ చేయాలి

- బీఆర్ఎస్‌లో ఏ పంచాయితీ లేదు
- పార్టీ మార్పుపై హరీష్ రావు వ్యాఖ్యలు

2



మన ప్రజాప్రతినిధి
TELTEL12233
తెలుగు దిన పత్రిక
బుధవారం 14-05-2025

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**హైదరాబాద్:** లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్‌ఆర్‌ఎస్‌పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయాన్ని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత మంది దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకు పొడిగించే యోచనలో ఉన్నది.

## చిల్లర ప్రచారాలు బంద్ చేయాలి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు.తాను పార్టీ మారుతానని జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకత్వ భాధ్యలు అప్పగిస్తే స్వాగతిస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తానని క్లారిటీ ఇచ్చారు.

## వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు



హైదరాబాద్: రాష్ట వ్యాప్తంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అలాగే వన్యప్రాణులకు తాగునీరు ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని సూచించారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్‌లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అటవీ శాఖ తరపున ఏం చర్యలు తీసుకుంటున్నదీ వైల్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అని మంత్రి సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇందుకు అధికారులు సమాధానం ఇస్తూ అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నామని తెలిపారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సురేఖ సూచించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు పండ్లు దోసకాయ, పుచ్చకాయ వంటివి వాటికి ఆహారం అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పీసీసీఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరసైనికులకు సెల్యూట్..

తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా.. గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు..మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు.యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇదెక్కడి అన్యాయం

### తెలంగాణకు సైనిక్ స్కూల్స్ కేటాయించరు, ఏపీలో స్థానికత కల్పించరు : మంత్రి పొన్నం

తెలంగాణలో సైనిక్ స్కూళ్లు ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20 వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నారని వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణ పిల్లలు స్థానికేతరులుగా నిర్ణయించడం వల్ల నిరాశ చెందుతున్నారని తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయన్న మంత్రి తెలంగాణలోనూ తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర మంత్రులు కిషన్? రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలో సైనిక్ స్కూళ్ల ఏర్పాటుపై క్రాంతి కీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్లులు మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌ను కలిశారు."రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు సైనిక్ స్కూల్ లేదు. ఈ రాష్ట్రానికి సైనిక్ స్కూల్ వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ సైనిక్‌స్కూల్స్‌లో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలి. కేంద్రం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఏపీలోని సైనిక్ స్కూల్స్‌లో అడ్మిషన్ పొందడానికి తెలంగాణ పిల్లలు స్థానికులుగా ఉండరు. దీనివల్ల 20 వేల మంది పిల్లలు నష్టపోతున్నారు. కేంద్ర మంత్రులకు, ఏపీ ప్రభుత్వానికి తెలంగాణలో పాఠశాలలు వచ్చేవరకు వీరిని స్థానికులుగా గుర్తించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# చెంచులకు 10 వేల ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్:** తరతరాలుగా సొంత ఇళ్లకు నోచుకోని ఆదిమ, గిరిజన తెగలకు చెందిన అతి బలహీన వర్గమైన చెంచులకు సొంతింటి కలను కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేయబోతోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)ల పరిధిలో సచ్యురేషన్ పద్దతిలో దాదాపు పదివేల చెంచు కుటుంబాలను గుర్తించడం జరిగిందని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

చెంచులకు ఆసిఫాబాద్‌లో 3,551 ఇళ్లు దవులను నమ్ముకొని జీవించే గిరిజనుల్లో చెంచులు ఒక జాతి అని. వారు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో తెలియని ఆయన వాపోయారు. అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బ్రతక లేరని ఆయన తెలిపారు. అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ఆసిఫాబాద్‌లో 3,551 ఇళ్లు, బోథ్‌లో 695 ఇళ్లు, ఖానాపూర్‌లో 1,802 ఇళ్లు, సిర్పూర్ 311 ఇళు ౢ, అదిలాబాద్‌లో 1,430 ఇళ్లు, బెల్లంపల్లిలో 326 ఇళ్లు, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేటలో 105 ఇళ్లు, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా అచ్చంపేట్ 518 ఇళ్లు, మహబూబ్‌నగర్ 153 ఇళ్లు, పరిగిలో 138 ఇళ్లు, తాండూర్‌లో 184 ఇళ్లు మొత్తంగా 9,395 ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి ప్రకటించారు.

20 శాతం ఇళ్లు బఫర్ కింద

ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, అయితే ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు గాను 20 శాతం ఇళ్లను బఫర్ కింద పెట్టుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా జిహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని , హైదరా బాద్‌కు దూరంగా ఇళ్లు నిర్మించి ఇస్తే తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. గత ప్రభుత్వం కొల్లూరులో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి హైదరాబాద్‌లో ఉన్నపేదలకు కేటాయిస్తే వాటిని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు. వాటిని దృష్టిలో పెట్టకొని పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రాంతంలోనే జీ ప్లస్ త్రీ పద్ధతిలో అపార్ట్‌మెంట్‌లు నిర్మించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు

### హరీష్ రావు అబద్దాలు మానుకో
### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్: ధాన్యం కొనుగోలు అంశంలో హరీష్ రావు అబద్దాలు మానుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హితవు పలికారు. యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సృష్టించిందని మంత్రి తెలిపారు. ప్రతిరోజు అబద్దాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో హరీష్ రావు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఇప్పటి వరకు 65 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. గతేడాది కంటే 44 శాతం అధికంగా కొనుగోళ్లు జరిపామని, రెండేళ్ల యాసంగి సీజన్‌తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిపామని మంత్రి తెలిపారు.నేటి సాయంత్రానికి కొనుగోలు చేసిన ధాన్యం 43.10 లక్షల మెట్రిక్ టన్నులని ఆయన పేర్కొన్నారు. 2022, -23 తో పోల్చితే కొనుగోలు చేసిన ధాన్యం 23.48 లక్షలని, గతేడాదితో పోల్చి చూస్తే 13.22 లక్షల మెట్రిక్ టన్నులు అధికమని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు 8,245లు కాగా, గతేడాదితో పోల్చి చూస్తే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 6.58 లక్షల రైతుల




నుంచి ధాన్యం కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 27.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలని, 15.35 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం విలువ 9999.36 కోట్లు అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించింది రూ.6,671 కోట్లు అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవధిలోనే ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి దిగుబడి అయ్యే మొత్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులని ఆయన తెలిపారు. ధాన్యం దిగుబడిలో ఇదో చారిత్రాత్మకమైన రికార్డు అని ఆయన అభివర్ణించారు. యాసంగిలోనూ సన్నాలకు రూ.500ల బోనస్ చెల్లించామని మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ట్వీట్ వేదికగా ఈ విషయాలను వెల్లడించారు.

## ఐదు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంలో ఆలస్యం ఎందుకు?

హైదరాబాద్: ఐదు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా సమాచారం. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సచివాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, హరిచందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేసినట్టుగా తెలిసింది.అయితే నిర్మాణాలకు సంబంధించి కుంటిసాకులు చెబుతూ ఆలస్యం చేస్తుండడంపై ఆయన అధికారులపై మండిపడ్డట్టుగా సమాచారం. అయితే, సనత్‌నగర్‌లోని ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకుందని పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించినట్టుగా సమాచారం. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని మంత్రి ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలిసింది. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బి, వైద్య పరికరాలను వైద్యఆరోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. ప్రతి వారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేస్తానని మంత్రి కోమటిరెడ్డి అధికారులతో పేర్కొన్నట్టుగా తెలిసింది.

# భూమి పూజ చేసిన

## మంత్రి దామోదర్ రాజనర్సింహ



సదాశివపేట ,మే 13,( మన ప్రజాప్రతినిధి): ఈరోజు సదాశివపేట మండలంలో ఆత్మకూరు గ్రామం నుండి సింగూరు ప్రాజెక్ట్ వరకు ఎం.ఆర్ ఆర్ నిధులతో 525.70 లక్షలు తో 7.51 కిలోమీటర్స్ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య మంత్రులు దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి,



ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పిల్లోడు విశ్వనాథం, చిరంజీవి, బిట్ల ప్రేమ్ కుమార్, చారి మొగ్గం పటేల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సత్తుపల్లి సింగరేణి

## జి.ఎం ఆఫీస్ కు మోక్షం ఎప్పుడు ?

**- సి అండ్ ఎండి బలరాం సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని హామీ....**

**-నిర్మాణం పూర్తయిన ప్రారంభించని యాజమాన్యం...**

**- సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి.**






సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 13:ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో సింగరేణి సంస్థ 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారుగా 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడంపై అనేక ఇబ్బందులు పడుతున్నారు.సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆఫీస్ పనుల నిమిత్తం ఏ చిన్న పనికి అయినా కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళవలసి వస్తుంది అని సింగరేణి ఉద్యోగస్తులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం ఆఫీస్ నిర్మించాలని కోరాటంతో ఎట్టకేలకు ఉద్యోగస్తుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్ నెల 16వ తారీఖున సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సింగరేణి సంస్థ సుమారు మూడు సంవత్సరాల క్రితం జి.ఎం ఆఫీస్ శంకుస్థాపన చేశారు. జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఉద్యోగులతో మాట్లాడారు.అయినప్పటికీ స్థానిక అధికారులు చొరవ తీసుకోలేకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.సత్తుపల్లి ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకు డ్యూటీల కు వెళ్లకుండా సుమారు 80 కిలో మీటర్లు కొత్తగూడెం వెళ్తున్నారు.సత్తుపల్లి నుండి సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతున్నప్పటికీ స్వయంగా సి అండ్ ఎండి బలరాం సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యంలో సింహ భాగం బొగ్గు ఉత్పత్తి సత్తుపల్లి నుండే సాధిస్తున్నారని ఉద్యోగులను అభినందించారు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లి ముందు స్థానంలో ఉండటానికి కారణమైన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్న సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదు.సత్తుపల్లిలో ఉద్యోగులు నివసించుటకు కోటర్స్ నిర్మాణాలు చేపట్టి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్న మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల పి.వి.ఎన్ కాలనీలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఉద్యోగులు , కార్మిక సంఘ నాయకులు కాలనీకి భద్రత ఏర్పాట్లు చేపట్టాలని కోరినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఇలాంటి భద్రత కల్పించలేకపోవడంపై ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించబడతాయని కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ఏర్పడడం వల్ల సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి మరియు రవాణాలో తలమాణికంగా ఉన్నటువంటి సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలి.

# మహిళా హత్య కేసును

## చేదించిన చేగుంట పోలీసులు



మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 13,: చేగుంటలో ఈనెల 7న, 44 జాతీయ రహదారిపై గుర్తుతెలియని మహిళను పెట్రోల్ పోసి దహనం చేయగా కేసు నమోదు చేసిన చేగుంట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు, నేడు ఆ కేసును చేదించినట్లు చేగుంట ఎస్ ఐ జి చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు,మృతురాలు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ బస్వాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ బేకరీ అంజమ్మగా గుర్తించారు, కేసులు పుల్కల్ పోలీస్ వారికి బదిలీ చేసినట్టు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు

# ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలి

మన ప్రజా ప్రతినిధి/మానకొండూర్ తేదీ 13 మే: బీజేపీ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి ఇల్లంతకుంట మండల కేంద్రం లో మీడియా సమావేశం లో బిజెపి మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడికక్కడే పేరుకుపోయి మిల్లులకు తరలించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రహీంఖాన్ పేట గ్రామంలో ఎమ్మెల్యే సత్యనారాయణ కి సమస్య విన్నవించిన ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని అన్నారు.మరో పది రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అవుతుందని అన్నారు.రైతులు నార్లు పోసుకునే టైం వచ్చిన యాసంగి పంట ఇంకా కల్లాల్లోనే ఉందని అన్నారు.లారీలు రాక, ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడానికి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో ఎక్కడికక్కడే ధాన్యం పెరుకుపోయిందన్నారు. ధాన్యం తరలించడంలో నిర్లక్ష్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.



# కష్టపడ్డ వారికి గుర్తింపు



మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వర్గ బేధాలు లేకుండా కలిసి సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే ల్ , నియోజకవర్గపరిశీలకులు మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరుగ్యారంటీలతోపాటు రైతు లకు గిట్టుబాటు ధర , సన్న బియ్యం పంపిణీ బోనస్ లాంటి పథకాలను కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికలే లక్ష్యంగా పనిచేసితుంగతుర్తి గడ్డమీద మరో మారు మూడు రంగుల జెండాను ఎగురవేసి తమ సత్తా చూపించాలని వారు కోరారు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని వారు అన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో సోనియా ప్రియాంక రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అమలుచేసి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరు రాంచారని వారన్నారు మహిళలకు ఉచిత బస్సు గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటు సన్న బియ్యం పంపిణీ రైతులకు రైతు భరోసా రైతు బోనస్ గృహలక్ష్మి పథకాలను అమలు చేశారని వారు అన్నారు కార్యకర్తలు ఈ పథకాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు తప్పక ఉంటుందని అని చెప్పారు 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి కేసులపాలై ఎన్నో దాడులకు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మర్చిపోదని వారన్నారు కాబట్టి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలాంటి నిరాశకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర సహకార వ్యవసాయ కమిషన్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజ్ చామంతి నరేష్. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ రాములు బైరబోయిన సైదులు బైరబోయిన మహారాజు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఐటి వరంగల్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 2025 ప్రారంభం



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్ లో సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 2025 మంగళవారం ప్రారంభమైంది. రెండు నెలల క్రితం దేశ వ్యాప్తంగా ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, ఎంపిక ప్రక్రియ తర్వాత 219 మంది విద్యార్థులు ఈ ప్రెస్టీజియస్ ఇంటర్న్‌షిప్ కోసం ఎంపికయ్యారు.ఈ ఇంటర్న్లు, జూలై 9, 2025 వరకు ఎన్ఐటి వరంగల్ లోని వివిధ విభాగాల్లోని ఆధునిక ప్రయోగశాలల్లో పరిశోధనలో భాగంగా పాల్గొంటారు. వారు సైన్స్, టెక్నాలజీ రంగాల్లో పురోగమిస్తున్న ప్రాజెక్టులపై ప్రముఖ అధ్యాపకుల మార్గనిర్దేశంలో పని చేస్తారు.ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమాన్ని డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. “ఈ ఇంటర్న్‌షిప్ మీ పరిశోధనా ప్రయాణానికి ఒక గొప్ప ప్రారంభం. ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోండి,” అని తెలిపారు. డీన్ (అకాడెమిక్స్) ప్రొఫెసర్ ఏ. శరత్ బాబు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, ఎన్ఐటి వరంగల్ లోని పరిశోధనా వాతావరణం గురించి వివరించారు.ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ ఎం హీరాలాల్ ప్రోగ్రామ్ అవలోకనం ఇచ్చారు. ఈ ఇంటర్న్‌షిప్ విద్యార్థుల పరిశోధనా నైపుణ్యాలను మెరుగు పరిచే విధంగా రూపొందించబడినదని ఆయన తెలిపారు.చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ అబ్దుల్ అజీమ్ విద్యార్థుల వసతి, సంక్షేమ ఏర్పాట్లను వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి అనుభవాన్ని సొంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు ఎంపికైన ఇంటర్న్ విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమం చివరలో ప్రొఫెసర్ డి భార్గవి కృతజ్ఞతా ప్రకటన (వోటు ఆఫ్ థాంక్స్) చేశారు.

# వెలిగండ్ల గ్రామంలో బండలాగుడు పోటీలు





లింగాల// ప్రజాప్రతినిధి న్యూస్: మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి ఆ గ్రామంలో బండలాగు పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ బండలాగు పోటీలకు దాదాపు ఇతర జిల్లాల నుంచి 9 గంటల ఎద్దులు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ బండలాగు పోటీలలో ఒకటవ బహుమతి లక్ష్మయ్య చౌదరి, పెద్ద గోటిపాడు గుంటూరు జిల్లా వారి ఎద్దులు 4,879.7 అడుగులు బండలాగాయి. వీరికి 60 వేల రూపాయలు ఫస్ట్ బహుమతి సాధించాయి. రెండవ బహుమతి విష్ణువర్ధన్ రెడ్డి, బాలయ్య గారి పల్లె, కడప జిల్లా వారి ఎద్దులు 4026.5 అడుగులు బండలాగాయి. వీరికి రెండవ బహుమతిగా 40,000 వేల రూపాయలు సాధించాయి. మూడవ బహుమతిగా విశ్వనాథరెడ్డి తిప్పయ్య గారి పల్లె కడప జిల్లా, వీరి ఎద్దులు 4,000 అడుగులు బండలాగాయి. వీరికి మూడో బహుమతిగా 30 వేల రూపాయలు అందించారు. నాలుగవ బహుమతిగా వెంకట సాయి భవిత్ రెడ్డి, పొద్దుటూరు,కడప జిల్లా, వీరి ఎద్దులు 3032.8 అడుగులు బండ లాగాయి. వీరికి 20 వేల రూపాయలు సాధించాయి. ఐదవ బహుమతిగా క్రాంతి చౌదరి చింతలపల్లె సత్య సాయి జిల్లా,3032.8 అడుగులు బండలాగాయి. వీరికి 15 వేల రూపాయలు అందించారు. ఆరవ బహుమతి రామ సుబ్బారెడ్డి రంగోరుపల్లె కడప జిల్లా2903.10 అడుగులు లాగాయి. వీరికి 10 వేల రూపాయలు అందించారు. ఏడవ బహుమతి చంద్రశేఖర్, మర్తాడు గ్రామం సత్యసాయి జిల్లా, 1609 అడుగులు లాగాయి. వీరికి 8 వేల రూపాయలు అందించారు. ఎనిమిదవ బహుమతి ఆనంద రెడ్డి మడూరు మరియు తొండూరు, కడప జిల్లా,1600 అడుగులు లాగాయి. వీరికి 5000 రూపాయలు అందించారు. ఆపైన బండలాగు ఎద్దుల వారికి ప్రతి ఒక కాడికి 5000 రూపాయలు అందించారు. నైటు గజ్జ పూజ పలకల కోలన్న ఆ గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి తండోప దండాలుగా ఎద్దుల పోటీలు చూసేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు
## కూలీ భీమాను అమలు చేయాలి



**-కూలీలకు పనివద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి.**
**-రోడ్డు ప్రమాదంలో మరణించిన మహిళ కూలీ కుటుంబాలను అదుకోవాలి.**
**-చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**

మన ప్రజాప్రతినిధి // ఉమ్మడి వరంగల్ :ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు రైతు భీమా మాదిరిగా కూలీ భీమా అమలు చేయాలని, కూలీలకు పని వద్ద కనీస సౌకర్యాలైన, నీరు, నీడ, ప్రథమ చికిత్స బాక్స్ కల్పించాలని, ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల నుండి 200 రోజుల పని దినాలను కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు నాగయ్యపల్లి గ్రామంలో రైతు పంట పొలాలకు మట్టి రోడ్ పోస్తున్న ఉపాధి హామీ కూలీలతో పనివద్ద సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లాలోని భూంపల్లి అక్బర్ పేట మండలం పోతారెడ్డిపేట గ్రామానికి చెందిన దళిత ఉపాధి హామీ కూలీలు రోడ్డు ప్రమాదంలో మరణించిన గొపు దేవమ్మ, బ్యాగరి చంద్రవ్వ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొవాలని, చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఇద్దరు మహిళ కూలీలు ప్రమాదంలో మరణించడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. దళిత మహిళల కూలీల మరణం జీర్ణించుకొలేనిదన్నారు.ఇకనైన ప్రభుత్వం స్పందించి రైతు భీమాల గా కూలీ భీమా పథకాన్ని అమలు చేసి కూలీ కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.మరణించిన కూలీ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి అయిదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చెస్తున్న రెండు లక్షల భీమాను అయిదు లక్షలకు పెంచాలని కొరారు.రోడ్డు ప్రమాదాలను అరి కట్టడానికి ప్రధాన రహదారులలో స్పిడ్ బ్రెకర్ లను ఏర్పాటు చేసి నివారణ చర్యలను చెపట్టాలన్నారు.దూర ప్రాంతాలలో పనిచేసే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ నాయకులు ప్రసంగి, రాజు, సాంబయ్య శ్రీకాంత్ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో
## ప్రపంచ సుందరీమణుల పర్యటన



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌పోలీసుల భారీ భద్రతల మధ్య ప్రపంచ సుందరీమణుల పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హిరిటేజ్ పర్యటనలో భాగంగా హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి




కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపి లు, ఒక అదనపు డిసిపి లు, 11 ఏసిపిలు, 32 మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐ లు 81 ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210 తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుక వచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండం తో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# బండారి రాజిరెడ్డి
## సేవలు మరువలేనివి




మన ప్రజా ప్రతినిధి, తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి గారు చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డిఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి గారి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి మహిపాల్ రెడ్డి కుమార స్వామి రహీం మురళి పంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన శ్రీనివాస్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి //కొండపాక మండల్: కుకునూరుపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో బండారి సాయి మల్లయ్య అనారోగ్యంతో మరణించాడు, స్థానికులచే విషయం తెలుసుకున్న కొండపాక మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేడ్డమైన రవీందర్, లక్ష్మణ్ తదితరులున్నారు



# బీసీ ఐక్య ఉద్యమాలు నిర్మించడమే లక్ష్యం




కోదాడ //(మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న బీసీ ఉద్యమాలను ఐక్యం చేసి బీసీ జేఏసీ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు.. మంగళవారం నాడు కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి ఏజంట్ల బిల్డింగ్ లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఎన్నెన్నో దారులలో ఎన్నెన్నో రూపాల్లో సాగుతున్న బీసీ ఉద్యమాలు ఐక్యమైతేనే ప్రభుత్వాల మెడలు వంచేందుకు అవకాశం ఉంటుందని,, ఎన్నికల సందర్భంలో అలవిగాని వాగ్దానాలు చేసి బీసీలను ఎస్సీలను ఎస్టీలను మోసం చేసి అగ్రవర్ణాల వారు గత 78 సంవత్సరాలుగా అధికారాన్ని అనుభవిస్తున్నారని, ఈ నిజాన్ని బీసీలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని రానున్న అన్ని ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకునే విధంగా చైతన్య పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు జనాభాలో 56% గా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో 56% వాటా దక్కాలని విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా 56% వాటా సాధించడమే బీసీ హక్కుల సాధన సమితి ముందున్న ప్రధాన లక్ష్యం అనిఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న బీసీ జనగణనలో కులగణన చేపడతామని ప్రకటించిందని తక్షణమే ఆ ప్రక్రియను ప్రారంభించాలని కేవలం కులగణన చేసి చేతులు దులుపుకోకుండా బీసీలకు సమాన వాటా దక్కేలా జనాభా దాబాషా ప్రకారం ఏ కులం జనాభా ఎంత ఉంటే అదే దామాషా పద్ధతిలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు స్వాతంత్ర ఫలాలు అందరికీ అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు మహాసభకు దంతాల రాంబాబు అధ్యక్షత వహించగా... ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు గుండు వెంకటేశ్వర్లు ఎస్కే లతీఫ్ చిలక రాజు శ్రీను పిల్లుట్ల కనకయ్య యల్లబోయిన సింహాద్రి ఇనుగుగుర్తి వెంకటరమణ చారి నిగిడాల వీరయ్య, సిరాపురపు శ్రీనివాస్ కొమ్రరాజు వెంకట్ ఉప్పుతల శ్రీనివాస్ కొండ అన్నపూర్ణ మండవ నాగమణి బత్తిని శ్రీనివాస్ బాదే నరసయ్య ఎల్ సైదులు సోమగాని కృష్ణ పాల్గొన్నారు

# వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా శివ రామకృష్ణ

## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్:హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా నియమితులైన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెవ్వ శివ రామకృష్ణ వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఇన్చార్జిగా మంచిగా పని చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరంగల్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ అశ్విన్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం ఘనంగా

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:కుకునూరు పల్లి మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మదిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాత కళ్యాణం గౌరవ ప్రధాన అర్చకులు శ్రీ బుర్గుజ్ బాల బ్రహ్మం, మట్రోజ్ నరసింహ చారి గార్లతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.







అనంతరం స్వామివారి కల్యాణంలో మహిళ భక్తులు, సంఘం సభ్యులు కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుల్లోజు సుదర్శన్ చారి, మండల ప్రధాన కార్యదర్శి యాలాల నరసింహ చారి, గ్రామ అధ్యక్షులు సిరోజి నరసింహ చారి, గౌరవ అధ్యక్షులు నేరెళ్ల నరసింహ చారి, మహిళలు తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తుల స్వీకరణ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం బోనకల్ మండలం రావినూతల,రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.ఖమ్మం/బోనకల్,భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల, రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం



అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రావినూతల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 122, రాపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 144 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి


మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:–కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజ్కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ భీమా లక్ష్మణ్ ముదిరాజ్, గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి పార్టీ మరియు ప్రభుత్వంలో మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరంపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా రాబోయే కార్పొరేషన్లలో ముదిరాజ్ వర్గానికి పదవులు కల్పించేందుకు, వర్గ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక న్యాయం జరిగేలా



చూడాలని గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై మంత్రి ఎంతో సానుకూలంగా స్పందించారు. ముదిరాజ్ సమాజానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్గా, రాబోయే కార్పొరేషన్ చైర్మన్ పదవిలో భీమా లక్ష్మణ్ ముదిరాజ్ కి అవకాశం కల్పించనున్నట్లు గౌరవ మంత్రి గారు హామీ ఇచ్చారు.ఈ హామీతో ముదిరాజ్ వర్గంలో కొత్త ఉత్సాహం, ఆశాభావం నెలకొంది.

# నిత్య అన్నదానానికి దాతలు లక్ష విరాళం

గుంటూరు, పెద్దకాకాని మే 14 (మన ప్రజాప్రతినిధి) : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్ళపాడుకు చెందిన బైరపనేని జయమ్మ జ్ఞాపకార్థం వారి భర్త బైరపనేని నరసింహారావు మరియు వారి కుమారులు సీతారామయ్య, మల్లికార్జునరావు మంగళవారం పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదానానికి 1,00,000 విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.విరివిగా విరాళములు అందజేసి స్వామివారి నిత్య అన్నదానానికి, ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా భక్తులకు గోగినేని లీలా కుమార్ విజ్ఞప్తి చేశారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా మే 13: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తల్లాడ మండలం కుర్నవెల్లి లో ధాన్య కొనుగోలు కేంద్రం తనిఖీ, తల్లాడలో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్.ఖమ్మం/తల్లాడ,ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసింది, ఎంత మేర ధాన్యానికి డబ్బు చెల్లించినది అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్ లు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, తల్లాడ ఎంపిడివో కార్యాలయంలో కల్లూరు డివిజన్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం అన్లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అవసరం మేర హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు




చేస్తున్నట్లు, తరుగు, తాల్ పేరిట రైతుల నుండి కోతలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతుకు నష్టం కల్గిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఏ. రాజేందర్ గౌడ్, తల్లాడ తహసీల్దార్ రామకృష్ణ, పౌరసరఫరాల ఆర్ఐ లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంక్షేమ సంఘం

## రజతోత్సవ సభకు ఆహ్వానం



హైదరాబాద్// (మనప్రజాప్రతినిధి దినపత్రిక ):తెలంగాణ రజక సంక్షేమ సంఘం రజతోత్సవ సభను నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు తెలంగాణ రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు. తెలుగు సినీ నిర్మాత ముప్పు బిక్షపతి మరియు తెలంగాణ రజక సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్. చీరాల ప్రకాష్ తో కలిసి తెలంగాణ రజక సంక్షేమ సంఘం నిర్వహించనున్న. 25వ సంవత్సరం పూర్తి అవుతున్న శుభ సందర్భంగా రజక రజతోత్సవ సభకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు. రాజ్యసభ సభ్యులు. ఆర్. కృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.

# ఘనంగా దుర్గామాత ఉత్సవాలు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ: – జనగామ నియోజకవర్గం సుఖశాంతులతో ఉండాలి , కొమ్మూరి ప్రతాప చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామంలో దుర్గమ్మ పెద్దమ్మ పెద్దిరాజు, ఉత్సవాలకు హాజరైన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి దుర్గమ్మ దేవాలయం దర్శనం చేసుకోవడం జరిగింది. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని బాగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మా ఆగంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, కొమ్ము రవి మా దేవుని శ్రీనివాస్,దాసరి శ్రీకాంత్ లక్ష్మీనారాయణ, రేకులపల్లి విజయలక్ష్మి తాటికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల మండలంలో

## బిఆర్ఎస్ కు బిగ్ షాక్



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: –కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు... డిసిసి అధ్యక్షులు మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంత గట్టు నాగారం బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో సుమారు ఇరవై మందికి పైగా ఈరోజు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు చూసి అదే విధంగా కొమ్మురి ప్రతాపరెడ్డి జనగామ నియోజకవర్గంలో చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినదని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బొంత గట్టు నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహులు తరిగొప్పుల మండల కార్యదర్శి సుంకరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామ్ శీను, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాంబశివరాజు, సోషల్ మీడియా గ్రామ శాఖ కన్వీనర్ సాంబరాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ఉచిత వేసవి శిక్షణా



సదాశివపేట మే 13 మనప్రజా ప్రతినిధి):రాష్ట్ర విద్యాశాఖా ఆదేశం ప్రకారం గతనెల 25 నుండి ప్రారంభమై ఈనెల 13 వరకు (15 రోజుల పాటు) సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల దాదాపుగా 65 మంది విద్యార్థులకు ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ వేసవి శిబిరంలో ఆర్ట్,కుట్లు అల్లికలు, మెహింది,డాన్స్ అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఆర్ట్ ను రాజశేఖర్,కుట్లు అల్లికను విజయలక్ష్మి, మెహిందిని ఎస్.కె.అంజుమ్, డ్యాన్సును మైథిలి లు శిక్షణ ఇచ్చారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ అంశాలే కాకుండా వేరు వేరు అంశాలపై శిక్షణా ఇచ్చేందుకు టీచర్స్ ముందుకు వచ్చారని, ముగింపు కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించి ప్రోత్సహించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో ఎంఆర్సి స్టాఫ్ అక్బర్,రాజేశ్వర్, మల్లేశం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# సమాజ చైతన్యమే యువతకు లక్ష్యం కావాలి



నేరేడుచర్ల //( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):–ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటించారు . ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజానికి కంటకులుగా మారుతున్నారని ఇది అంత శ్రేయస్కరం కాదని అందువల్ల అఖిల భారత యువజన సమాఖ్య సభ్యులు దేశ సమైక్యతకు సమగ్రతకు అంకితమై సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని తద్వారా యువత పెడదారి పట్టకుండా చూడొచ్చని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కు బౌద్ధ మతాలు అన్ని ఏకతాటి పైకి వచ్చి భారత్ మాతాకీ జై అనే ఒక చైతన్యవంతమైన నినాదం ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఇది భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని దేశంలో కుల మత తత్వాలకు స్వస్తి పలికే యువత సమాజం నుంచి ఉద్భవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికే భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరికె వివేక్ రాము ఉన్నారు

# ఎంపీ చామల ని కలిసిన బచ్చన్నపేట మండల అధ్యక్షులు



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల,జనగామ:ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఈ రోజు పెద్ద అంబర్ పేటలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాదకపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించడం జరిగింది%‌ా% ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గం నుండి బచ్చన్నపేట మండలం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బచ్చన్నపేట మండలం అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆద్వర్యంలో మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్ లు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# చలివేంద్రం ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ మే 13:13-05-25(మంగళవారం )– సత్తుపల్లి పట్టణం – సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో " చలి వేంద్రం " ను ప్రారంభించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .. ఎండలు విపరీతంగా మండుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి కి నిత్యం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చే ఉద్దేశ్యంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, యువజన కాంగ్రెస్ నాయకులు నాయకులు, పట్టణ ప్రజలు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన వొడితల ప్రణవ్

మనప్రజాప్రతినిధి//హుజురాబాద్ ప్రతినిధి మే 13:ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కోరిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారు.మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు.ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదరునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళు ్ల ఇస్తుంటే రాజాకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన

## యూత్ కాంగ్రెస్ నాయకులు




హుజురాబాద్// మన ప్రజాప్రతినిధి మే 13: ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి గారు తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు కేసీఆర్ గారి పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లోకి మారి బాగా మాసిన బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడతాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నాను అని భ్రమ పడుతున్న.... నాపైన ఎటువంటి అవినీతి మరకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిది గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది తెలంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక గౌ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రి గారి పై గాని రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :–డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి షాబుద్దీన్ డిమాండ్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మిట్టపల్లి గ్రామ శివారులోని సురభి హాస్పిటల్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని వెంటనే కూల్చివేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి షాబుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండి షాబుద్దీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అక్రమ కట్టడాలకు నెలవుగా సిద్దిపేట ప్రాంతం ఏర్పడ్డదని, మున్సిపల్ పరిధిలో పాటు నియోజకవర్గ పరిధిలో ఎన్నో అక్రమ కట్టడాలు వెలిశాయని వాటన్నిటిపై కఠిన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున



ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, మెరుగు రాజు పలువురు పాల్గొన్నారు.

# న్యాల్కల్ లో

## అలస్యమవుతున్న కుల నివాస ధ్రువపత్రాలు

**- పడిగాపులు కాస్తున్న అప్లేకేషన్ దారులు**
**-తహసిల్ లో రెండు వారాలకు పైగా పెండింగ్ లో ఉన్న అప్లికేషన్లు**
**- రెండు వారాలుగా లివ్ లో ఉన్న తహశీల్దార్ భూపాల్**
**-ఇంచార్జి తహశీల్దార్ గా వేరొక్కరిని నియమించని అధికారులు**
**- వివరణ కొరకు ఫోన్ చేసిన స్పందించాని జహీరాబాద్ ఆర్డీవో**

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డిజిల్లా: సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భూపాల్ లివ్ లో ఉన్నప్పటి నుండి కుల, నివాస




ధ్రువపత్రాలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని అప్లికేషన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మీసేవలో అప్లికేషన్ చేసి రెండు వారాలు అయిన రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ పత్రలు జారీ చేయకపోవడంతో పడిగాపులు కాస్తున్నామని ఆందోళన చెందుతున్నారు .. కార్యాలయం వద్దకు వెళ్లి ధ్రువీకరణ పత్రల కొరకు అక్కడ ఉన్న అధికారులను అడుగగా తహశీల్దార్ లివ్ లో ఉన్నారని 15వ తేదీ వరకు ధ్రువీకరణ పత్రలు జారిచేయ బడుతాయని తెలిపారు.. పై అధికారులు న్యాల్కల్ లో ఇంచార్జి తహశీల్దార్ గా వేరొక్కరిని నియమించకుండా గుడ్లప్పగించి చూడడం సరికాదన్నారు.. ఇదే విషయంపై జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి ని వివరణ కొరకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. హాస్టళ్లలో విద్యార్థులకు కావాల్సిన కుల, నివాస ధ్రువీకరణ పత్రలు జరిచేయడంలో జాప్యం చేస్తున్న రెవెన్యూ అధికారుల పట్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిని సారించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు..

# పౌర రక్షణ వాలంటీర్లుగా

## నమోదు చేసుకోండి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: యువతకు మై భారత్ పిలుపు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, దేశవ్యాప్తంగా యువతను మై భారత్ పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదుకమ్మని పిలుపును ఇస్తోంది. నమోదు కాబడిన యువత జాతీయ ప్రయోజనాలలో ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, సంక్షోభ సమయాల్లో కీలక పాత్రలు పోషించడానికి సాధికారతను కల్పించడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సమిష్టి ప్రయత్నంలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతరత్రా ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలన పట్ల పూర్తి అవగాహనను కల్పించే శిక్షణను పొంది, తదనుగుణంగా ప్రతిస్పందించే స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించడం ఈ చొరవ లక్ష్యమని ఎన్వైకే అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా, బలమైన, కమ్యూనిటీ ఆధారిత ప్రతిస్పందన కోసం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నదని. విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం, పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వీరికి రెస్క్యూ ఆపరేషన్, తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స, అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్, జన సమూహ నియంత్రణ, ప్రజా భద్రత, విపత్తు ప్రతిస్పందన, పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకటనను విడుదల చేసినట్లు తెలిపారు. సన్నద్ధమైన, శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని, ఈ జాతీయ మిషన్కు తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉందని ఈ నమోదు ప్రక్రియలో పద్దెనిమిది సంవత్సరాల నుండీ ముప్పై సంవత్సరాల లోపు వారైన యువత భాగస్వామ్యం కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సిద్దిపేట కొటిలింగెశ్వర ఆలయం పక్కన ఉన్న ఎన్వైకే కార్యాలయానికి వచ్చి పొందొచ్చునని ఆయన సూచించారు. మై భారత్, దాని యువ స్వచ్ఛంద సేవకుల యొక్క డైనమిక్ నెట్వర్కున్న, ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులను–మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నదని రంజిత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు, ఈ హోదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేర వచ్చునని




తెలిపారు. ఈ చొరవ యువతలో పౌర బాధ్యతను, క్రమశిక్షణ యొక్క బలమైన భావాన్ని పెంపొందించ చడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మక ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు, శిక్షణతో వారిని సన్నద్ధం చేస్తుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనదని, అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుందని అన్నారు. సైట్ %ష్ట్రజూం://ఎఎఎ–ఘ్రుతీఫ్.స్త్రశీజ.ఊఅ% లో యువత ముందుకు వచ్చి ఈ జాతీయ లక్ష్యం కోసం ఆసక్తిగల యువత/ప్రజలందరినీ సమీకరించాలని ఇది స్పష్టమైన పిలుపును కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని, మరింత సమచరనికై,సంబంధిత దిగువ ఫోన్ నెం: 9650889829 లో కూడా సంప్రదించి పొందవచ్చునని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి తెలిపారు.

# కాల్పుల విరమణపై ప్రజలకు వివరణ ఇవ్వాలి

**పాకిస్తాన్ పై యుద్ధంలో గెలుస్తున్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారు ,దేశ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం మోడీని తిట్టుకుంటున్నారు , దేశం మొత్తం సైనికుల వైపు ఉంటే మోడీ మాత్రం ట్రంప్ వైపు ఉన్నాడు , మన దేశం భద్రతపై ట్రంప్ పెత్తనం ఏమిటి,అమెరికాలో దాడి చేస్తే ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ ను చంపలేదా,ఉగ్రవాదులను మనము ఎందుకు విడిచి పెట్టాలి ,కర్రెగుట్ట లో కూంబింగ్ లను ఆపేయాలి,యుద్ధంలో చనిపోయిన సైనికుల ఆత్మలు ఘోషిస్తాయిఆపరేషన్ సింధూరంను అవమానించిన మోదీ. పహాల్గాం బాధితులకు ఏం సమాధానం చెప్తారు,కాల్పుల విరమణలో మోదీ పాత్ర పై విచారణ చేపట్టాలి ,సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట: ఉగ్రవాదులకు కుమ్ముకాస్తున్న పాకిస్తాన్ తో యుద్ధం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా కాల్పుల విరమణ చేయడంపై కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎందుకు వెనక్కి తగ్గారో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశ భూభాగంలోకి చోచ్చుకొచ్చి పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన



కాల్పులపై ప్రపంచమంతా తీవ్రంగా ఖండించింది అని అన్నారు. ప్రతీకార చర్యలో భారత సైనికులు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టారు అని అన్నారు. పాకిస్తాన్ పై భారతదేశం యుద్ధంలో గెలుస్తున్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారు అని మండిపడ్డారు. దేశం మొత్తం సైనికుల వైపు ఉంటే మోడీ మాత్రం ట్రంప్ వైపు ఉన్నాడు అని కాల్పుల విరమణతో దేశ ప్రజలంతా మోడీని తిట్టుకుంటున్నారు అని అన్నారు. ఆపరేషన్ సింధూరంను అవమానించిన మోదీ. పహాల్గాం బాధితులకు ఏం సమాధానం చెప్తారు అని ప్రశ్నించారు. మన దేశం భద్రతపై ట్రంప్ పెత్తనం ఏమిటి అని. అమెరికాలో దాడి చేస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి అమెరికా సైనికులు ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ ను చంప లేదా అని అన్నారు. దేశం మొత్తం కుల మతాలు పార్టీలకు అతీతంగా భారతదేశ సైనికులకు అండగా ఎప్పుడు ఉంటుంది అని అన్నారు. అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించడం ఉగ్రవాదానికి వత్తాసు పలకడమే అని అన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశమంతా ఒకటిగా ఉండాలని అన్నారు. ఉగ్రవాదులను మనము విడిచి పెట్టినప్పుడు. కర్రెగుట్ట లో కూడా కూంబింగ్ లను ఆపేయాలి అని అన్నారు. కాల్పుల విరమణ వల్ల యుద్ధంలో చనిపోయిన సైనికుల ఆత్మలు ఘోషిస్తాయి అని అన్నారు. అకస్మాత్తుగా మోదీ తీసుకున్న కార్పుల విరమణ పై మోదీ పాత్ర పై సుప్రీంకోర్టు సుమోటో కింద విచారణ చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ హర్షద్. నాజ్జు. బబ్బు రవితేజ తదితరులు పాల్గొన్నారు